# ఆరుబయటే అంగన్వాడీ విద్యాబోధన

## శిథిలావస్థకు చేరుకున్న అంగన్వాడి భవనం తాత్కాలిక భవనం ఏర్పాటు పై దృష్టి సారించని ఐసిడిఎస్ అధికారులు


## తూతూ మంత్రంగా సూపర్వైజర్ల పర్యవేక్షణ

కంబదూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త



అంగన్వాడి సెంటర్ వద్ద ఆరుబయటే కూర్చొని ఉన్న పిల్లలు

కంబదూరు మండలం కె. రాంపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం పైకప్పు భాగం శిథిలావస్థకు చేరుకుంది. కురుస్తున్న వర్షాలకు అంగన్వాడి భవనం కారుతోందని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. భవనంలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో ఆరుబయటే పిల్లలకు బోధన చెప్పిస్తున్నారు. తాత్కాలిక భవనం ఏర్పాటు చేయాలని పలుమార్లు ఐసిడిఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్ల నుంచి ఇదే పరిస్థితి నెలకొని ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించడంలో ఐసిడిఎస్ అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. మరొకవైపు సూపర్వైజర్లు తూతూ మంత్రంగా అంగన్వాడి సెంటర్ల పర్యవేక్షణ చేపడుతున్నారని ప్రజలు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడి భవనం శిథిలావస్థకి చేరుకొని కారుతుండడంతో పిల్లల ఆట వస్తువులు , పౌష్టికహారం, తదితర సామాగ్రి ఉంచేందుకు సిబ్బంది నాన్న అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగన్వాడీ భవనానికి పునరుద్ధరణ పనులు చేపట్టాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.



అంగన్వాడి పైకప్పు భాగం శిథిలావస్థకు చేరుకున్న దృశ్యం

# క్రీడలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి..



క్రీడలపై అవగాహన కలిగిస్తున్న ఎస్సైకేతన్న

ధర్మవరం రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త

క్రీడలపై విద్యార్థులు అవగాహన పెంచుకుంటే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని వన్ టౌన్ ఎస్ఐ కేతన్నా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని క్రీడా మైదానంలో ఏపీ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం కార్యదర్శి గోట్లూరు బండి శివ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు పలు క్రీడలపై అవగాహన కల్పించారు. అనంతరం బండి శివ గౌడ్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిస్తే క్రీడాకోటాలో మంచి ఉద్యోగాలు కూడా సంపాదించే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కబాడీ, వాలీబాల్, 100 మీటర్ల పరుగుపందెం నిర్వహించడం జరిగిందన్నారు. ఎస్సై కేతన్న మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి ఆసక్తిని కనపరచాలని తెలిపారు. ఏపీ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం చేపట్టిన ఈ క్రీడల పై అవగాహన చేపట్టడం విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలుపుతూ ఏపీఎస్ఎఫ్ సంఘమును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చేనేతలకు అండగా కూటమి ప్రభుత్వం కానుక

ధర్మవరం రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రితో రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్

ప్రస్తుతం మన రాష్ట్ర ప్రభుత్వం చేనేత సంక్షేమ కోసం నేతన్న భరోసా పథకం కింద రూ 25 వేలు ఇస్తామని ప్రకటించడం కూటమి ప్రభుత్వం ప్రగతి కి నిదర్శనం అని రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ పేర్కొన్నారు. ఇటీవల చేనేత దినోత్సవం ధర్మవరం లో మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగిందని నేతన్న కష్టాలు గమనించిన కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేతన్న భరోసా ప్రకటించడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# వైసిపి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

బుకపట్నం, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా నాయకులు.

బుక్కపట్నం మండల పరిధిలోని యాదాలంక పల్లి, మారాల గ్రామాలలో వైసీపీ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు బుక్కపట్నం మండల కన్వీనర్ కొత్తకోట కేశప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలియజేశారు. ఎన్నికల ముందు ప్రకటించిన హామీలను తెదేపా ప్రభుత్వం నెరవేర్చకుండా ప్రజలను మోసగిస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తుమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్తకోట కేశప్ప తో పాటు, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ పతాంజలి, నాయకులు ఆదినారాయణ ,రంగారెడ్డి, నాగభూషణ , సూర్యనారాయణ మైనారిటీ నాయకులు మహమ్మద్ రఫీ, ధర్మతేజ, అమర్నాథ్ రెడ్డి , సర్పంచ్ గోవిందరెడ్డి, నీలూరి ఈశ్వర్, జగన్మోహన్ రెడ్డి , భాస్కర్ రెడ్డి, సూరి ,అంజన్ రెడ్డి , సురేష్, మజ్జిగ రాము కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

చిలమత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హిందూపురంలోని ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా వున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా హిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు. మడకశిర, అమరాపురం, గుడిబండ, రొళ్ల, అగళి, పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం మండలాలకు సంబంధించి ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వినియోగదారుల పరిష్కారం కాని దీర్ఘకాలిక సమస్యలను వ్రాతపూర్వకంగా ఫిర్యాదు ద్వారా తెలియపరిచి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని ట్రాన్స్‌కో అధికారులు తెలియచేశారు.

# నిండిన గాజులపల్లి చెరువు



చెరువు మరువ పోతున్న దృశ్యం

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త :

గత నాలుగు రోజులనుండి సత్యసాయి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పుట్టపర్తి మండల పరిధిలోని గాజులపల్లి చెరువు నిండి సోమవారం మరువ పారుతుంది. ఈ చెరువు నుండి మరువ నీరు వంగ పేరు నది ద్వారా క్రింది ప్రాంతమైన నిడిమామిడి, కొట్లపల్లి, ఇరగరాజు పల్లి, మీదుగా వంగ చిత్రావతి నదిలోకి కలుస్తుంది. ఆదివారం రాత్రి ఎగువ ప్రాంతాలైన పెనుకొండ ,సోమందేపల్లి మండలాల్లో కురిసిన భారీ వర్షాలకు ఈ చెరువు లోకి నీళ్లు చేరి అరువు పారుతున్నట్టు రైతులు తెలిపారు. ఈ చెరువు నిండడంతో ఆ చెరువు క్రింద రైతుల తో పాటు వంగా పేరు నది పరివాహక ప్రాంతంలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యామయపంటలు సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. గాజులపల్లి చెరువు క్రింద రైతులేక నది ప్రవహిస్తున్న తరుణంలో నది పరివాహక ప్రాంతాల్లో రైతులు ఎక్కువగా వరి, వేరుశనగ మొక్కజొన్నపంటలు సాగుచేశారు. ఈ నది ప్రవహించడంతో నీటి కొరత ఈ పంటకు తీరనుందని హర్షం వ్యక్తం చేశారు. దీంతోపాటు మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు వర్షాలు కురిసాయి. దాంతో మండలంలోని బత్తలపల్లి ,గువ్వలగుట్టపల్లి, వెంగళమ్మ చెరువు, శాప చెరువు, యనమలపల్లి, బుక్కపట్నం చెరువులకు వంకల ద్వారా చెరువుల్లోకి నీరు చేరుతోంది.

# ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో 13 న నిరసన కార్యక్రమం...!

ధర్మవరం రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటు వంటి రైతాంగ వ్యతిరేక విధానాలకు ఈనెల 13వ తేదీ బైక్ ర్యాలీ తో పాటు నిరసనగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా స్మార్ట్ మీటర్లు మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని అదేవిధంగా స్వామి నాథ్ సిఫారసులను అమలు చేస్తూ రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పార్లమెంటు లో చట్టం తేవాలని అదేవిధంగా గతంలో పరిశ్రమల పేరుతో మడకశిర పరిగి లేపాక్షి మండలంలో లేపాక్షి పేరుతో కదిరి ప్రాంతంలో సైన్స్ సిటీ పేరుతో పరిశ్రమల స్థాపించాలని వేలఎకరాలుతీసుకొని 20సంవత్సరాలు పైబడినప్పటికీ ఇంతవరకు పరిశ్రమలు ఏర్పాటుచేయక ఎక్కడఉద్యోగుల ఉద్యోగ అవకాశాలు కల్పించక కార్పొరేట్ వ్యవస్థలకు ఆభూములు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాఉంది ఈపరిస్థితులలో ఆభూములు తిరిగి రైతులకు ఇవ్వాలని ఇప్పుడు పరిశ్రమల పేరుతో సత్యసాయి జిల్లాలో దాదాపు 1,52,000 ఎకరాలు కార్పొరేట్‌వ్యవస్థలకు అంట చెప్పేపద్ధతులలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది దీనికి వ్యతిరేకిస్తూ... నిరసన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న సీనియర్ నాయకులు ఎస్ హెచ్ భాష, నామాల నాగార్జున, మారుతి, జేవి రమణ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి హెడ్ కానిస్టేబుల్ రేణుక





విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుడిబండ ఆగష్టు 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని జమ్మలబండ,కె ఎన్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,కరికెర కస్తూరిబా గాంధీ కళాశాలను పెనుగొండ సబ్ డివిజన్ పోలీస్ శాఖలోని శక్తి బృందం హెడ్ కానిస్టేబుల్ రేణుక ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివుతున్న విద్యార్థిని విద్యార్థుల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థుల భద్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయుల బృందం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దృష్టి సారించాలని ఏవైనా సమస్యలు తలెత్తితే మా దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే కరికెర కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినుల భద్రతలో లోపాలు ఉన్నాయని వాటిని సరి చేసుకోవాలని పాఠశాల ఎస్ఓ రమాదేవి, అధ్యాపకులకు సూచించారు. భద్రత లోపాలకు కారణమైన వాచ్ మెన్ లకు సూచనలు అందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమకు మీ పాఠశాలపై ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్.ఓ రమాదేవి, శక్తి బృందం కానిస్టేబుల్స్ హుస్సేన్ బాషా,పోతిరెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారీ వర్షం తో కుప్పకూలిన పాత మిద్దె...!

ధర్మవరం రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త



వర్షం కారణంగా కూలిపోయిన మిద్దె

గత రెండు రోజులు గా కురిసిన భారీ వర్షాల్లో భాగంగా పట్టణ పరిధిలోని పోతుకుంట బీసీ కాలనీ నందు పాత మిద్దె కూలిపోయినట్టు సచివాలయ వీఆర్వో కర్ణ స్థానిక ఎంఆర్ఓ సురేష్ బాబు కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో రావులచెరువు గ్రామంలో ఒక కొట్టం పూర్తిగా పడిపోయిందని, వీఆర్వో తులసమ్మ సంఘటన స్థలానికి చేరుకొని నివేదికను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టము జరగలేదని వర్షా ప్రభావం వలన అత్యవసర పరిస్థితుల్లో సహాయము కొరకు ధర్మవరం తాసిల్దార్ కార్యాలయంలో సెల్ ఫోన్ నెంబర్ 9553929724 కు సమాచారం అందిస్తే, తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వర్షం తగ్గుముఖం పట్టేంతవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.

# కలెక్టర్ దాసరి కాడ్మియల్ మృతి రెవెన్యూ శాఖకు తీరని లోటు

కళ్యాణదుర్గం, ఆగస్టు 11 ప్రభాతవార్త :



కలెక్టర్ దాసరి కాడ్మియల్

అనంతపురం జిల్లా కలెక్టర్‌గా జిల్లా ప్రజలకు విశేష సేవలు అందించిన దాసరి కాడ్మియల్‌మృతి రెవెన్యూ సర్వీసెస్‌కు తీరనిలోటని వినియోగదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ చౌదరి, కిషోర్ కుమార్ చౌదరి తీవ్ర సంతాపాన్ని సానుభూతిని ప్రకటించారు. సోమవారం స్థానిక చల్ల కాంప్లెక్స్‌లో నిర్వహించిన సంతాప సభలో వారు మాట్లాడుతూ జిల్లాలో సంయుక్త కలెక్టర్‌గా, అనంతరం జిల్లా కలెక్టర్‌గా పనిచేసే పేద ప్రజలకు జిల్లాఅభివృద్ధికి సేవలు అందించాలని కొనియాడారు. అంతే కాకుండా దేవునిసేవలో కూడా ఆయన పాల్గొన్నారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. రఘునాథ్ డేనియల్, డాక్టర్ ఐసయ్య, రెవెరెండ్ తిమోతి రావు, మోసెస్ అనిల్ కుమార్, ఉత్తమ వ్యాయామఉపాధ్యాయులు కిరణ్ చౌదరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కడప ప్రకాష్ రావు,, రిటైర్డ్ RDO లు గురుప్రసాద్, బీసీ మారెప్ప, జర్నలిస్ట్ లింగప్రసాద్, ఓబుళ రాజు, రెవరెండ్ ఐసయ్య, రోజ్లీ రాజేష్, బిషప్. జాన్సన్ బాబు,..సుశీల డాక్టర్ చింతన్న, ఆర్థర్ బాబు, జోసెఫ్ కిశోర్,శోభ రాణి, విద్యుల్లత, మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి పాల్గొన్నారు.

# ఘనంగా పవిత్ర ఉత్సవాలు..

ధర్మవరం రూరల్ ఆగస్టు 11 ప్రభాతవార్త



పూజలు అందుకుంటున్న శ్రీవారు

పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 11వ 12వ తేదీలలో పవిత్ర ఉత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ వారు తెలిపారు. ఈసందర్భంగా మొదటిరోజు సోమవారం శ్రీ భూ లీలా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన నాగశేషు పడగ పీఠముపై సాంప్రదాయ పద్ధతిలో అర్చకులు సుదర్శన చార్యులు, నాగ నరసింహ, వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఆశీనులు చేశారు. తదుపరి ప్రత్యేక పూజలు, అర్చనలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వివిధ దేవత గాయత్రి హవనం అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. మంగళవారంతో పూర్ణాహుతి అనే కార్యక్రమముతో ముగుస్తుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెటీకలకుళ్లాయప్ప, సాగా సురేష్, రంగా శ్రీనివాసులు, గుద్దటి రామాంజనేయులు, దత్త శివ, శంకర సంజీవులు, బిళ్ళే నాగప్ప, ఎస్డిహెచ్ఎస్ వాలంటీర్లు సుఖానంద, నాగరాజు, పెద్దన్న పాల్గొన్నారు.

# నులి పురుగు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టండి

## ఎన్‌డిడి స్టేట్ నోడల్ ఆఫీసర్ కే గంగాధర్

తాడిమర్రి ఆగస్టు 11 (ప్రభాతవార్త)



అధికారులతో మాట్లాడుతున్న స్టేట్ నోడల్ ఆఫీసర్ గంగాధర్

చిన్నారుల్లో ఎదుగుదలకు కీడు కలిగించే నులివురుగుల నివారణ పట్ల అప్రమత్తంగా ఉండాలని 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులివురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలని ఎన్ డి డి స్టేట్ నోడల్ అధికారి కే గంగాధర్ వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. సోమవారం కస్తూరిబా గాంధీ పాఠశాల తో పాటు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 3993 మంది కి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి సమాచారం అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం నందు డిప్యూటీ డీఎంహెచ్ ఓ డా" చెన్నారెడ్డి డా హరిత, ఎంపిహెచ్ఎస్ రాంకుమార్, రాజశేఖర్, ఎంపిహెచ్ఎజానకిరాం,కోమల,ఆశలు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయి విచారణ చేసి పరిష్కరిస్తాం - డీఎస్పీ ఆదినారాయణ

పుట్టపర్తి, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఫిర్యాదులు స్వీకరిస్తున్న డి.ఎస్.పి ఆదినారాయణ

ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని మహిళా పీఎస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహించి 55 ,ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, చట్ట పరిధిలో ఉన్న ఫిర్యాదులపై విచారణ జరిపి తక్షణమే పరిష్కారం చూపాలని, సంబంధిత అధికారులకు డి.ఎస్.పి సూచించారు. ఈ కార్యాక్రమంలో కుటుంబ కలహాలు, భూ సమస్యలు , సైబర్ మోసాలు, ఆస్థి పంపకాలు, వ్యాపార వ్యవహారాల్లో జరిగిన మోసాలు, వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పితో పాటు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి వితరణ

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త



క్రీడా సామాగ్రిని వితరణ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని, మేడాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ స్కూల్ చైర్మన్ బయన్న ఆధ్వర్యంలో పంకాల కేశవరెడ్డి, విద్యార్థులకు క్రీడా సామాగ్రి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ.. మేడాపురం స్కూల్‌లో పూర్వ విద్యార్థిగా చదువుకున్నానని మనం ఎంత గొప్పగా ఎదిగిన కన్నవారిని, సొంత ఊరిని మన, పాఠశాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి మన ఎదుగుదలకు మొదటి మెట్లు ఇవే నని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

అమరాపురంఆగస్టు 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని అదేవిధంగా అధికారులు ప్రగతి నివేదికలను తీసుకొని రావాలని ఎంపీడీవో రామారావు ఓ ప్రకటనలో తెలిపారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

గుడిబండ ఆగస్టు 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తుమ్మల మారెమ్మ ఆలయం వద్ద నేడు మంగళవారం నిర్వహించే బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకాపా మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్, స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మంగళవారం తుమ్మల మారెమ్మ దేవాలయం వద్ద నిర్వహించే వైకాపా సంస్థాగత ఎన్నికలు,అలాగే బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమానికి మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# భూమి సారవంతం పెంచడానికి పియండిఎస్ మోడల్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది

- ఏ డి ఏ జీ.ఎం. అల్తాఫ్ అలీ ఖాన్.





సమావేశంలో మాట్లాడుతున్న ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్.



సమావేశానికి హాజరైన రైతు సేవా కేంద్ర సిబ్బంది

అనంతపురం రూరల్, అగస్ట్ 11 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి రైతు సేవ కేంద్రం లో జీరో బేస్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమం గురించి సోమవారం అనంతపురం డివిజన్, వ్యవసాయ సహాయ సంచాలకులు జి.యం.అల్తాఫ్అలీఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మాట్లాడుతూఆయన ఎరువులు మరియు పురుగు మందులు వాడకుండా భూమిని సారవంతం చేయడానికి పిఎండిఎస్ మోడల్ ఏటీఎం మోడల్ రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు అలాగే పిఎండిఎస్ మోడల్ లో 365 రోజులు వ్యవసాయ పంటలు పెట్టడం వల్ల వాతావరణం యొక్క వేడితగ్గుతుందన్నారు. అలాగేఅక్కడఉన్నభూములుసారవంతమవుతాయని మరియు సంవత్సరం పొడవునాపంటలుఉండడంవల్లచల్లదనానికివానపాములు కూడా భూమిలో ఉండి భూమిని గుల్లపరుస్తుంది సారవంతం చేస్తుంది అలాగే దీనివలన హ్యూమస్ కంటెంట్ పెరుగుతుందన్నారు.జడ్పీఎన్ఎఫ్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మానాయక్ మాట్లాడుతూ జడ్పీఎన్ఎఫ్ 2016 సంవత్సరంలో ప్రారంభించారని గతంలో పేడ ఎరువులు వాడడం వల్ల భూమిలో హ్యూమస్ కంటెంట్ పెరిగి వేరుశనగ చెట్టుకు 40 నుంచి 70 కాయల వరకు కాసేవి ఇప్పుడు రసాయనిక మందులు వాడటం వల్ల భూమి కట్టబడటం వల్ల పోషక విలువలు కూడా తగ్గిపోవడం వల్లవానపాములు చనిపోవడం వల్ల ఇప్పుడు ఒక వేరు సెనగ చెట్టుకు నాలుగు నుంచి పది కాయల వరకు మాత్రమే కాస్తుంది కాబట్టి రైతు సోదరులకు మనము అనగా రైతు సేవ కేంద్ర సిబ్బంది దగ్గర ఉండి న్యాచురల్ ఫార్మింగ్ చేయుటకుప్రోత్సహించాలన్నారు.అలాగే భూమిలో 1 శాతం ఒక పెర్సెంట్ ఉన్నచో 8 శాతం తేమను భూమి నిలుపుకోగలుగుతుంది అలాగే జీవ రసాయన చర్యలు జరుగుతాయిఅనితెలియజేశారు.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఎందుకు చేయాలి దాని వలన కలిగే లాభాలు లక్ష్యాలను క్లుప్తంగా వివరించారు.మరియు దేవి మాట్లాడుతూ మహిళా సంఘాలు మరియు ఏటీఎం మోడల్స్ ఏ గ్రేడ్ మోడల్స్ పి ఎం డి ఎస్ గురించిక్లుప్తంగాతెలియజేశారు.దేవేంద్ర మాట్లాడుతూ పి ఎం డి ఎస్ వాటి లాభాలు గురించి సప్త సూత్రాలు మరియు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డిపిఎం ఆఫీస్ స్టాప్ గణేష్ చైతన్య నరేంద్ర, ఆరు మండలాల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకి ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలు ఇవ్వాలి: సిపిఎం



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు.

అనంతపురం రూరల్, అగస్ట్ 11 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలంలోని అర్హులైన పేద ప్రజలకు ఇంటి స్థలాలు, పట్టాలు అందించాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద పేదలకు ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇర్ఫాన్ అధ్యక్షతన ధర్నాలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 194/ 8 సర్వే నంబర్ లో 350 మంది పేదలు గుడిసెలు వేసుకొని నాలుగు సంవత్సరాలుగా జీవిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు. సీతారాం ఏచూరి నగర్, దామోదర సంజీవయ్య నగర్ లో పేదరికంలో ఉన్న ప్రజలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్న అధికారులు వారిని కనీసమైన మౌలిక సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తెలిపారు. భూ మాఫియా రోజు ఆ కాలనీలో నివసిస్తున్న ప్రజల దగ్గరికి పోయి మీరు ఇక్కడి నుంచి ఖాళీ చేసి వెళ్లిపోవాలని లేకపోతే బలవంతంగా గుడిసెలను తొలగిస్తామని భయ భ్రాంతుల గురి చేస్తున్నారని విమర్శించారు. రోజు కూలి పని చేసుకునే వీరికి ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయభ్రాంతులకు గురి అవుతూ పనులకు పోకుండా వస్తువులు ఉంటున్నారని కావున ప్రభుత్వ అధికారులు వీరికి ఇంటి పట్టాలి ఇచ్చి భరోసా కల్పించాలని కోరారు. గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి ఆర్డీవో, తహసిల్దార్ ఇక్కడ నివసిస్తున్నవారందరూ తమ ఆధార్ కార్డును, రేషన్ కార్డును ఇస్తే పరిశీలించి నిజంగా అర్హులు అయితే వారికి ఇక్కడనే ఇంటి స్థలాలు కేటాయిస్తామని చెప్పడంతో దాదాపు ఆ రోజుల్లో 500 మందికి పైగా ఆర్డీవో ఆఫీస్ లో అప్లికేషన్లుఇవ్వడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇప్పటిదాకా అధికారులు ఇక్కడ నివసిస్తున్న వారు నిజమైన లబ్ధిదారుల కాదా అని పరిశీలించలేదని తెలిపారు. కావునఇప్పటికైనా అధికారులు అక్కడనివసిస్తున్నపేదలందరికీ ఇంటిపట్టాలిఇచ్చివారిని ఆదుకోవాలని సిపిఎం పార్టీ కోరుతుందని తెలిపారు. ధర్నా సందర్భంగా తహసీల్దార్ మోహన్ కుమార్ వచ్చిమీరుతెలిపినసమస్యలనుపై అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాకార్యక్రమాన్ని విరమించారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటనారాయణ ప్రకాష్, మసూద్ , వలీ, రాజు గఫూర్ సీతారాంఏచూరికాలనీవాసులునాయకులుశంకర్,మనీ, ఇస్రాయిల్, హాజీవలి,ప్రసాద్, సిద్దు, పెద్దన్న,పద్మావతి, విశ్వనాథ్, నాగేంద్రమ్మ దామోదర సంజీవయ్య కాలనీ నాయకులు వెంకటేష్ గౌడ్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ సోమవారం పురస్కరించుకుని ఘనంగా బొమ్మేలింగేశ్వరస్వామి

### -ఈరకాటప్ప స్వామికి పూజలు



**అగళి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

శ్రావణ సోమవారం పురస్కరించుకుని అల్లికెర గ్రామంలో వెలిసిన బొమ్మేలింగేశ్వరస్వామి-ఈరకాటప్ప స్వామికి పూజలు నిర్వహించారు. స్వామి మూల విరాట్‌లను, వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేకువ జామునుంచే స్వాములకు అభిషేకాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మహామంగళహారతి అనంతరం భక్తులకు ఆలయ మండలి వారు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## తడిసి ముద్దైన తహశీల్దారు కార్యాలయం

### వర్షం వస్తే రికార్డులు, కంప్యూటర్లను ఇతర గదిలోకి మార్చాల్సిందే

**అగళి, ఆగస్టు 11 ప్రభాతవార్త**



తహశీల్దారు కార్యాలయంలో పెచ్చులూడిన దృశ్యం

తహశీల్దారు కార్యాలయ భవనం పాత పడటంతో కార్యాలయం పెచ్చులన్నీ ఊడాయి. వర్షం వస్తే రికార్డులు తడిసి ముద్దవుతాయి. వర్షం వచ్చిన రోజు రికార్డులతోపాటు కంప్యూటర్లను ఇతర గదిలోకి మార్చుకోకపోతే అక్కడ ఇబ్బందులు తప్పవు. తహశీల్దారు కార్యాలయం అధ్వానంగా ఉంది. జోరుగా వర్షం వస్తే పెచ్చులూడి పడుతాయని భయం భయంగా రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని తహశీల్దారు కార్యాలయాన్ని మరమ్మత్తు చేయాల్సిన అవసరం ఉంది.

## ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీలకు ప్రత్యేక కృతజ్ఞతలు

**అమరాపురం ఆగస్టు 11 ప్రభాతవార్త**



సమృద్ధిగా నీరు పడిన దృశ్యం

మండల పరిధిలోని బసవనపల్లి గ్రామపంచాయతీ కి చెందిన ఉప్పార్లపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య నివారణ కోసం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రత్యేక బోర్ వెల్ డ్రిల్లింగ్ చేయడం జరిగింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు విన్నపం మేరకు బోర్ వేయడంతో నీరు సమృద్ధిగా పడింది. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు ఉప్పార్లపల్లి శివకుమార్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బోర్ కు మోటార్ బిగించడంతో నీరు సమృద్ధిగా రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ గ్రామానికి త్రాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం-చంద్రశేఖర్

**మడకశిర ఆగష్టు 11 ప్రభాతవార్త:**

మడకశిర పట్టణంలోని సుకన్య ఆసుపత్రి ఆవరణము నందు బిజెపి కిసాన్ మోర్చా మడకశిర అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా సారధ్యంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో పార్టీ బలోపేతం గురించి కార్యకర్తలకు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. వారి అభిప్రాయం మేరకు సమావేశంలో పాల్గొన్న కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు,గుడిబండ నాయకులు జిబి సుధాకర్ కార్యకర్తల సలహాల మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పార్టీని విస్తరింప చేయడానికి ఒక కమిటీని నియమించుకొని ఆ కమిటీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలపై వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రభుత్వ అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తూ పార్టీని గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లి అభివృద్ధి పథంలో నడిపించేందుకు త్వరలో కార్యచరణను రూపొందించుకొని పర్యటనలు చేయాలని తీర్మానించారని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండలఅధ్యక్షులు పలారంఉమేష్,అగలి అధ్యక్షురాలు విక్టోరియారాణి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుబ్బారాయుడు, కిసాన్ మోర్చా జిల్లాఉపాధ్యక్షుడు దొడ్డరంగేగౌడ్, యువమోర్చానాయకులు రవీంద్ర, అశోక్, గుడిబండనాయకులు రంగప్ప. బైరేపల్లినరసేగౌడ్,తిమ్మప్ప, బొజే గౌడ్, రాము,శ్రీనివాస్, మడకశిర మతంలక్ష్మీనారాయణ, నరసింహప్ప, విరుపాక్షి, లెంకప్ప, నారాయణప్ప, పట్టణ నాయకులు ధర్మవరం సూరి, అరవింద్, అనంత, రామంజి, ఈశ్వర్, హరిప్రసాద్, స్టూడియోబాబూ, నటరాజ్, రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



డివిజన్ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

**మడకశిర టౌన్ ఆగస్టు 11 ప్రభాతవార్త.**

ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఎమ్ఎమ్‌టిఎల్ రమేష్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రైతుభరోసాకేంద్రం ఇన్చార్జిలకు ఏపీసిఎన్ఎఫ్ అధికారులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. రసాయనాలతో పండించిన పంటలు తినడంవల్ల వ్యాధులుకొని తెచ్చుకుంటున్నారని అన్నారు. రసాయనాలు వాడి పండించిన పంటను తినడం వల్ల జీవన విధానంలో అనేక రోగాల బారిన పడవలసి వస్తుందని అన్నారు. పకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటలకు అతివృష్టి, అనావృష్టిని తట్టుకోవడమే కాకుండా భూమిలో జీవరాశిని, జీవవైవిద్యాన్ని పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వీటిని తినడం ద్వారా ఆరోగ్య సమస్యలురాకుండా ఉంటాయనితెలిపారు. వచ్చినసమస్యలను అధిగమించవచ్చని అన్నారు. ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారి ఎం ఎం టి ఎల్, రమేష్ మాట్లాడుతూ: ఇంతకు ముందు రైతు సంఘాల ద్వారా జరిగిన ప్రకృతి వ్యవసాయం మహిళ సాధికార సంస్థల ద్వారా మరింతగా విస్తరించేందుకు ప్రతి గ్రామంలో ప్రతి మహిళ ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించాలని కోరారు.కార్యక్రమంలో ఏవోలు, తిమ్మప్ప, నాగరాజు, డివిజన్ యూనిట్ ఇన్చార్జులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### పరిశీలించిన స్టేట్ మానిటరింగ్ అధికారి

**బత్తలపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త**



ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ దృశ్యం

నులిపురుగుల నిర్మూలనకు అందించే ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ని NDD ప్రోగ్రాం స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్ సోమవారం పరిశీలించా రు. ఈనెల 12 వ తేదీ మంగళవారం జరగబోయే జాతీయ నులిపురుగుల నిర్మూలనా(NDD) కార్యక్రమాన్ని పరిశీలించడానికి స్టేట్ ఎన్డిడి ప్రోగ్రాం మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్ బత్తలపల్లి కి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన వినాయక నగర్ లోని అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించి ఈ కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందికి ఎన్ డి డి ప్రోగ్రాంపై అవగాహనపై పలు ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి బత్తలపల్లి వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ బత్తలపల్లి మండలంలోని అన్ని అంగనవాడి సెంటర్లకి, స్కూళ్లకు ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు అందజేశామన్నారు. కనుక 1సంవత్సరం పైబడిన పిల్లలనుండి 19 సంవత్సరాల వరకు అన్ని అంగన్వాడి సెంటర్ లోను, స్కూళ్లలోనూ కాలేజీల్లోను ఆల్బెండజోల్ మాత్ర వేయడం జరుగుతుందన్నారు. ఈ మాత్ర వేయించడం వలన పోషకాహార లోపం, రక్తహీనత,విరేచనాలు కడుపునొప్పి,చికాకు, చదువుపై ఏకాగ్రత లేకపోవడం మొదలైన లక్షణాలను నివారించవచ్చునన్నారు. విద్యార్థులకు విద్యపై ఏకాగ్రత పెరిగి విద్యలో రాణించవచ్చని తెలియజేశారు. విద్యార్థులు తప్పక హాజరై ఆల్బెండజోల్ 400ఎంజి మాత్ర వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి డి ప్రోగ్రాం స్టేట్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చెన్నారెడ్డి, బత్తలపల్లి వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, సిహెచ్ఓ రాజశేఖర్, సూపర్వైజర్ అశ్వర్థ నారాయణ,రాజశేఖర్ ఆరోగ్య కార్యకర్తలు మారుతి, దేవిడ్ కవిత,ముత్యలమ్మ,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధించండి

### దళిత సంఘాల డిమాండ్

**పెనుకొండ ఆగస్టు 11 ప్రభాతవార్త**




డాక్టర్ అంబేద్కర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనగారిన ప్రజలకు విశేష సేవలు అందించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్దించాలని దళితసంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం పట్టణంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తదనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డిఓ ఆనంద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ,భారత ప్రధానమంత్రికి నరేంద్ర మోడీకి వినతి పత్రాన్ని ఫ్యాక్స్ ద్వార పంపించడం జరిగింది కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు ఎంఎన్ మూర్తి, టి రామాంజనేయుల పెద్దన్న హరిపురం నరసింహులు, మాల మహానాడు నాయకులు అనిల్, రాంపురం లక్ష్మీనారాయణ హెచ్ఆర్పీసీఐ జిల్లా అధ్యక్షులు డా. చెరుకూరి గంగులయ్య , కోటకొండ కిష్టప్ప, శంకరప్ప,నాగేంద్ర ,శివన్న, హరికుమార్, మల్లికార్జున , ఓబులేసు, అఫీషియల్ క్లబ్ మాజీ సెక్రటరీ షమీఉల్లా, అల్ కౌసర్ సేవా సంస్థ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, సయద్ రియాజ్, సయ్యద్ ఆయాజ్, ఆర్ డి టి పోరాట ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సాకే హరి, సమతా సైనిక జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## గర్భవతులు తప్పనిసరిగా వైద్యుల సలహాలు పాటించాలి



గర్భవతులకు సూచనలు అందజేస్తున్న వైద్యాధికారులు

**బత్తలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మహిళలు గర్భం దాల్చిన మూడవ నెల నుండి తప్పనిసరిగా వైద్యుల సలహాలు పాటించి, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని విద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్( శిలీలీలీతి ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 52 మంది గర్భిణీ స్త్రీలు రాగా, వారందరికి వైద్యాధికారి డాక్టర్. అరుణ్ కుమార్ వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి, సలహాలు, సూచనలు అందించారు. ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీ మూడో నెలలోనే వైద్య సిబ్బంది దగ్గర నమోదు చేయించుకుని టీటీ ఇంజక్షన్ వేయించుకోవాలన్నారు. ప్రతినెల క్రమము తప్పకుండా ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, ఉచితంగా రెండుసార్లు స్కానింగ్ కూడా ఉపయోగించు కోవాలన్నారు. పోషకాహారము, రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా ఐరన్ మాత్రలు వాడాలన్నారు. అంగన్వాడి సెంటర్లో ఉచితంగా అందించేటువంటి పోషకాహారము, గుడ్లు తీసుకోవాలన్నారు. ఈ జాగ్రత్తలన్నీ పాటిస్తూ, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలని, తెలియజేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణి స్త్రీలందరూ మధ్యాహ్నం భోజనానికి ఇబ్బందిపడకుండా డాక్టర్ అరుణ్ కుమార్ తానే దాతై గర్భిణీ స్త్రీలందరికీ భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ విష్ణువర్ధన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్స్ గౌరమ్మ, అశ్వర్థ నారాయణ, ఫార్మసిస్ట్ సరస్వతి ల్యాబ్ టెక్నీషియన్ రాఘవేంద్ర,ఆరోగ్య కార్యకర్తలు, మిడలెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షపు నీరు నిలవకుండా చర్యలు

**వజ్రకరూరు ఆగస్టు 11 ప్రభాత వార్త**

వార్త ప్రభావం

మండలంలోని కొనకొండ్ల గ్రామం లో ఇళ్లలోకి వర్షపు నీరు అన్న శీర్షిక ఈనెల 10న వార్తాపత్రికలో వార్త పబ్లిష్ అయ్యింది. దీనిపై స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు పోలీసులు సహకారంతో పరిసర ప్రాంతాలలో ఉన్న ఆక్రమణలు తొలగించి, రోడ్డుకిరువైపులా చిన్నపాటి తాత్కాలిక కాలువను ఏర్పాటు చేయించారు. వీటి ద్వారా నీటిని ముందుకు తరలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు.



వర్షపు నీరు నిలవకుండా తాత్కాలిక కాలువలు ఏర్పాటు చేస్తున్న అధికారులు

## ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థ పరిరక్షణ మనందరి బాధ్యత..!

### -ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలని భారీ ప్రదర్శన

### -మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా




ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలని విడపనకల్లులో జరిగిన ప్రదర్శన

**ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త**

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటీ) పరిరక్షణ మనందరి బాధ్యతని సంస్థ బాగుంటేనే పేద బడుగు, బలహీనవర్గాల ప్రజలందరూ బాగుంటారని ఆర్డీటీ పరిరక్షణ ఉరవకొండ జేపీసీ సమన్వయకర్త మీనుగ గోపాల్ అన్నారు. ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండల కేంద్రంలో ఆర్డీటీ మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, సీడీసీలు, నెట్‌వర్క్ లీడర్లు, దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, ప్రధాన



తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న జేపీసీ సమన్వయకర్త మీనుగ గోపాల్

రహదారిలో మానవహారంగా ఏర్పడి ఆందోళన నిర్వహించిన అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం జరుగగా ఆయనతోపాటు పాల్తూరు ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితోపాటు జేపీసీ నాయకులు లత్తవరం చంద్రశేఖర్, చీకలగుర్కి మారెన్న, కొత్తకోట వీరప్ప, హావలిగి నాగేష్, కొట్టాలపల్లి లక్ష్మన్న తదితరులు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా ఇళ్లు, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయాభివృద్ధి, మహిళల అభ్యున్నతి, క్రీడా రంగాల్లో అహర్నిషలు శ్రమిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ నిలిపివేయడంతో విదేశీ విరాళాలు సేకరణకు ఆటంకం ఏర్పడిందన్నారు. ఆర్డీటీ సంస్థ కార్యకలాపాలు నిలిచిపోతే పేదలు తీవ్రంగా నష్టపోతారన్నారు. కేంద్ర ప్రభుత్వంలో కదలిక వచ్చే వరకు వివిధ రూపాల్లో ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్ రమాదేవికు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు భూపతి, సాయి, సుధాకర్, ఓబన్న, ఎర్రిస్వామి, బసవరాజు, నాగేంద్ర, ఓంకార్, ఆంజనేయులు, రాము, భీమలింగ, పెద్ద భీమలింగ, రమేష్, వీరభద్ర, మారెన్న, నాగేంద్ర, వన్నూరుస్వామి, రవి, వెంకటేశులు, సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### -పోస్టర్ల విడుదలలో డిప్యూటీ ఎంపీడీవో, మండల పరిషత్ ఏవో, ఎంఎఈవో



నులి పురుగుల నివారణ దినోత్సవం పోస్టర్లను విడుదల చేస్తున్న డిప్యూటీ ఎంపీడీవో, మండల పరిషత్ ఏవో, ఎంఈవో తదితరులు

**ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త**

ఈనెల 12వ తేదీన మంగళవారం జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జయప్రదం చేయాలని డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్, మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శంకర్, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప తదితరులు పిలుపునిచ్చారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం వారు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలు, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందన్నారు. 1 నుండి 5 సంవత్సరాలలోపు వయసుగల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో 6 నుంచి 19 సంవత్సరాలలోపు వయసుగల వారికి పాఠశాలలు, కళాశాలల్లో మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. మండలంలో 84 అంగన్‌వాడీ కేంద్రాలు, 67 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, 3 ప్రభుత్వ కళాశాలలు, ఒక ప్రైవేటు కళాశాల, 15 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని వాటికి అల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు అందించడం జరుగుతుందన్నారు. మండలంలోని 20,732 మంది విద్యార్థులకు 12న మాత్రలు వేయడం జరుగుతుందని ఆరోజు వేయించుకోని వారికి చివరిరోజు ఈనెల 20న మాప్-ఆప్ డే రోజున వేయడం జరుగుతుందన్నారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, మలంలో రక్తం, ఏకాగ్రత నేర్చుకోగల సామర్థ్యం తగ్గడంవల్ల విద్యార్థుల హాజరు శాతం తగ్గడం జరుగుతుందని వాటి నివారణ అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల పీహెచ్‌సీ సూపర్‌వైజర్ యుగంధర్, పట్టణ ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్, అర్చన, సుమలత, లక్ష్మి, అరుణ, జయలక్ష్మి, సీహెచ్ఓలు మమత, శమంతకమని, సులోచన, షాజీదా తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదును వేగవంతంగా పూర్తి చేయాలి

**వజ్రకరూరు ఆగస్టు 11 ప్రభాతవార్త**

రైతులు సాగు చేసిన పంటలు వివరాలను ఈ ప్రాంతం నందు నమోదు చేసే కార్యక్రమాన్ని వేగవంతం గా పూర్తిచేయాలని ఉరవకొండ డివిజనల్ సహాయ కార్యదర్శి సత్యనారాయణ రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆదేశించారు ఈ పంట నమోదులో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. పంట సాగు చేసిన పొలాలతో పాటు, పంటవేణి పొలాలను కూడా ఈ పంట అప్లికేషన్ నందు నమోదు చేయాలన్నారు. పంట యాజమాన్య పద్ధతులపై రైతు సేవ కేంద్రం సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ పథకాల గురించి రైతులకు వివరించాలన్నారు. అనంతరం వజ్రకరూరు లోని ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుకర్, ఏ ఈ ఓ జ్యోష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వజ్రకరూరులో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏడిఏ సత్యనారాయణ

## ఆర్టీసీ స్థలాన్ని లూ లూ షాపింగ్ మాల్ కు కట్టబెడితే ఆందోళనలే

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నబి రసూల్



ఐక్యతను చాటుతూ సంఘీభావం తెలుపుతున్న యూనియన్ నాయకులు

**సత్యసాయి జిల్లా వైద్యము ఆగస్టు 11 ప్రభాతవార్త:**

విజయవాడ నడిబొడ్డున ఉన్న ఏపీఎస్ఆర్టీసీ బస్టాండుకు సంబంధించిన 4.15 ఎకరాల భూమి ప్రభుత్వం లూ లూ షాపింగ్ మాల్ కు కట్టబెట్టే 137 జీవోను వెంటనే రద్దు చేయాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నబి రసూల్, కార్యదర్శి నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సత్యసాయి జిల్లాకేంద్రమైన సాయి ఆరామంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జివైపి రావు అధ్యక్షతన జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, విజయవాడలోని గవర్నర్ పేటలో గల డిపో మరియు బస్టాండుకు చెందిన ఆర్టీసీ స్థలం సుమారు 400 కోట్ల విలువ చేసే ఆస్తిని లూలూ కంపెనీకి కట్ట పెట్టాలని చేసిన జీవోను వెంటనే రద్దు చేయకపోతే అన్ని యూనియన్లు కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. 1959లో ఆస్థలాన్ని అప్పట్లో ఆర్టిసి ధర చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా అక్కడ 2 డిపోలు 200 బస్సులతో 1100 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ప్రజలకు సేవలు అందించడం జరుగుతోందన్నారు. అలాంటి స్థలాన్ని కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు దారా దత్తం చేసే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేయడం సరైన పద్ధతి కాదన్నారు. గతంలో 2014లో విజయవాడలో ఆర్టీసీ ట్రైనింగ్ కళాశాల స్థలం 29 ఎకరాలను హెచ్ఈఎల్‌కు కట్టబెట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు 137జీవోనుతెచ్చి విలువైన భూమిని ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం సమంజసంకాదని వెంటనే జీవోను రద్దుచేయకపోతే ఆర్టీసీని కాపాడుకోవడానికి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నాయకులు రమణప్ప, శంకరప్ప, ఆదినారాయణ, రుక్మిణి, ఆరెన్న, హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వ్యాపారింట్లో...భారీ చోరీ

### -10 తులాల బంగారం, అర కిలో వెండి, రూ.1.50 లక్షల నగదు చోరీ

### -పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు వెంకటరత్నమ్మ

**గోరంట్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త**



బీరువాను ధ్వంసం చేసిన దుండగులు

పట్టణంలోని బేతాళ చర్చి సమీపంలో నివాసముండే కూరగాయల వ్యాపారి వెంకటరత్నమ్మ ఇంటిలో శనివారం తెల్లవారుజామున పెద్ద మొత్తంలో బంగారు, నగదు చోరీకి గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు జరిగిన చోరీ ఘటనలో దాదాపు 10 తులాల బంగారం, అర కిలో వెండి, 1.50 లక్షల నగదు చోరీకి గురైందని అందులో ఒక నెక్లెస్, ఐదు జతల కమ్మలు, మూడు ఉంగరాలు, వెండి, నగదును దుండగులు దోచుకెళ్లినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలు రోజువారి తన కూరగాయల వ్యాపారంలో భాగంగా శనివారం తెల్లవారుజామున కూరగాయల కొనుగోలు కోసం కర్ణాటకలోని బాగేపల్లికి వెళ్లి వాటిని కొనుగోలు చేసి గోరంట్లలోని తన అంగడికి నేరుగా వాటిని తరలించి ఆరోజు రాత్రి వరకు వ్యాపారం చేసుకుని దాదాపు రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వెళ్లానని చోరీ జరిగిన ఘటన అప్పుడు తెలుసుకున్నామని ఆమె తెలిపారు.

## గుత్తిలో ఘనంగా ఆజాదికా అమృత్ మహోత్సవం




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీలో సోమవారం ఆజాదికా అమృత్ మహోత్సవం పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ జబ్బార్‌మియా, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీలు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేసేందుకై ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, వెంకట్రామయ్య సోదరుడి కుమారుడు రామ్మోహన్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, డిఈ హేమచంద్ర, టిపిఎస్ మారుతిప్రసాద్, ఆర్ఓ కమలాకర్ సతీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, మెప్మా అధికారులు చంద్రశేఖర్, ప్రసన్న, గుత్తి కోట సంరక్షణ కమిటీ అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, మహమ్మద్‌షఫీ, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న అంకాల్‌రెడ్డి

**గుంతకల్లు, ఆగస్టు 11 ప్రభాతవార్త**

ఈ నెల 13న తలపెట్టిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని తిరంగా ర్యాలీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంకాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఇల్లూరి లక్ష్మీనారాయణ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు రైల్వే గ్రౌండ్ నుండి ప్రారంభమై పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు, ఆదోని ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, పార్థసారథి, రాష్ట్ర, జిల్లా, నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ సమైక్యత కోసం తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ సమగ్రత, ఐక్యతను చాటేందుకు పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ర్యాలీలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ కొలిమి రామాంజనేయులు, నాగసముద్ర శ్రీదేవి, వాసం రవిబాబు, హరిహరనాథ్, పురంధర్, గుర్రం సూర్యనారాయణ, రామాంజనేయులు, ఓబులయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు

**- ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న లారీ**

అగళి, ఆగస్టు 11 ప్రభాతవార్త



చికిత్స అందజేస్తున్న డా.శివానంద, సిబ్బంది

ఐచర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో రామనపల్లికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు, మాజీ సాక్షి విలేకరి రాజశేఖర్ తలకు, శరీరానికి తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. సోమవారం 11:30 గంటలకు వర్షం వస్తుండగా అగళి నుంచి వైఎస్ఆర్‌సిపి నాయకుడు, మాజీ సాక్షి విలేకరి ద్విచక్ర వాహనంలో ఇంకొకరితో కలిసి అగళి నుంచి రావణపల్లికి వెళ్తుండగా హైవే రోడ్డులో అగళి వద్ద మడకశిర వైపు నుంచి వస్తున్న కర్ణాటక రాష్ట్రం తుమకూరుకు సంతూర్ సోప్‌లోడ్‌లో వస్తున్న ఐచర్ వాహనం ఢీ కొట్టింది దీంతో రాజశేఖర్ స్పృహ తప్పి పడిపోయాడు. తలకు, శరీరారికి బలమైన గాయాలు కావడంతో ఇది గమనించిన కొందరు స్థానిక గ్రామస్తులు రాజశేఖర్‌ను పక్కనే ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ డా.శివానంద, సిబ్బంది ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రం తుమకూరుకు తీసుకెళ్లాలని రెఫర్ చేశారు. తక్షణమే భార్య, అన్నదమ్ములతో కలిసి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతని పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యులు తెలిపారు.

## నర్సాంబూది, ఇనగలూరు రోడ్డును బాగు చేయండి

అగళి, ఆగస్టు 11 ప్రభాతవార్త



అద్వానంగా నర్సాంబూది-ఇనగలూరు రోడ్డు

మండల పరిధిలోని నర్సాంబూది- ఇనగలూరు రోడ్డు అద్వానంగా తయారైంది. ఈ జడివానకు అక్కడ నీళ్లు నిలబడటంతో ఆ రోడ్డుపై తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్డును బిటి రోడ్డుగా లేదా, కంక రోడ్డుగా వేయిస్తే ఎంతో అనుకూలంగా ఉంటుందని అక్కడి ప్రజలు అంటున్నారు. రొళ్లకు పోవడానికి నర్సాంబూది, వయా ఇనగలూరు మీదుగా నాలుగు కిలోమీటర్లు తగ్గుతుందని అక్కడి ప్రజలు అంటున్నారు. ఇనగలూ రు నుంచి తొనసనపల్లి నుంచి ముత్తేవపల్లి నుంచి అగళికి రావాలన్నా ఆరోడ్డులోనే ద్విచక్రవాహనదారులు వస్తున్నారు. అద్వానంగా గుంతలమయ మైన సదరురోడ్డును బిటిరోడ్డును మార్చాలని ఆగ్రామాలప్రజలు కోరుతున్నా రు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఆరోడ్డును నిర్మించాలని కోరారు.

## మద్యం తాగి వాహనాలను నడుపరాదు- ఎస్ఐ వీరేష్

అగళి, ఆగస్టు 11 ప్రభాతవార్త



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ వీరేష్, సిబ్బంది

మద్యం తాగి వాహనాలను నడుపరాదని అది నేరమని ప్రమాదాలు జరిగితే చాలా ఇబ్బందులు పడుతారని ఎస్ఐ వీరేష్ సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనాలతోపాటు ట్రాక్టర్లు, కార్లు, టాటాఏసీ వాహనాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతోపాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఎల్ఐసి ఉండాలని, ద్విచక్రవాహనాల్లో త్రిబుల్ రైడింగ్ చేయరాదని రోడ్డుకు ఎడమపక్క వాహనాలు నడపాలని వాహన చోదకులకు ఎస్ఐ అవగాహన కల్పించారు.

## కార్మిక శాఖ నిలిపివేసిన సంక్షేమ పథకాలను పనరుద్ధరించాలి

**-తహశీల్దార్‌కు విన్నవించిన ప్రైవేటు ఎలక్ట్రికల్, ప్లంబర్ వర్కర్స్ అసోసియేషన్**



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న ప్రైవేటు ఎలక్ట్రికల్, ప్లంబర్ వర్కర్స్ అసోసియేషన్ బాధ్యులు

ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

కార్మికశాఖ గత కొన్ని సంవత్సరాల భవన నిర్మాణ కార్మికులకు నిలిపివేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని ప్రైవేటు ఎలక్ట్రికల్, ప్లంబర్ వర్కర్స్ అసోసియేషన్ కోరింది. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు ఈ మేరకు వినతిప త్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ కార్మికశాఖ పథకాలను నిలిపివేయడం కారణంగా కార్మికులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అమలై ఉంటే కార్మికులకు ఎంతో ఉపయోకరంగా ఉండేదని అన్నారు. ఎప్పటి నుండి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయో నాటి నుండి నేటి వరకు కార్మికశాఖ కార్యాలయంలో వివిధ పథకాలకు అందించిన దరఖాస్తులను తక్షణం పరిశీలించి సంక్షేమ పథకాలను వర్తింజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రికల్, ప్లంబర్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.నజీర్, ఉపాధ్యక్షులు ఎం.శివ ప్రసాద్, కార్యదర్శి బి.రమేష్, సహాయ కార్యదర్శి బి.బాలక్రిష్ణ, కోశాధికారి ఎస్.ఖాసీంవలి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ 'బీ' పరీక్షలో 100శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల



ఎన్‌సీసీ బీ సర్టిఫికేట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ సిబ్బంది

ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఎన్‌సీసీ 'బీ' పరీక్షలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ, ఎన్‌సీసీ ఆఫీసర్ పి.ప్రశాంత్ సోమవారం తెలిపారు. ఈ ఏడాది మార్చిలో 6వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్‌సీసీ 'బీ' పరీక్షకు కళాశాల నుండి 13 మంది విద్యార్థులు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని వారు తెలిపారు. 'బీ' సర్టిఫికేట్ సాధించిన వారికి సైన్యం, ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఎన్‌సీసీ ఆఫీసర్, ఇతర అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తాం




మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు

బత్తలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త

మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరిస్తామని మండల టిడిపి నేతలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మాల్యవంతం పంచాయతీ పరిధిలోగల ఎం.చెర్లోపల్లి గ్రామములో మీ సమస్య మా భాద్యత కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ప్రజా సమస్యలు వ్యక్తిగత సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి అర్జీల రూపంలో తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను మండల స్థాయిలో అధికారులతో, జిల్లాస్థాయిలో,రాష్ట్రస్థాయి సమస్యలకు పరిటాల శ్రీరామ్ పరిష్కరింప చేస్తారన్నారు.అనంతరం ప్రజాసమస్యలపై ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమములో క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, తెలుగుదేశం నాయకులు గోనుగుంట్ల ప్రవీణ్,చిట్రా నాగభూషణ,సర్పంచ్ రాము,కప్పల దురగమప్ప, రవీంద్రరెడ్డి,ముద్దపాటి వెంకటచౌదరి,విశ్వనాథ్, ఓబిలేసు,ఆదినారాయణ,నారాయణస్వామి, ప్రభాకర్,కునమనేని రామకృష్ణ,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పిలుపు**



హర్ ఘర్ తిరంగా ర్యాలీని ప్రారంభిస్తున్న హరీష్ బాబు

బత్తలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త

సమాజంలోని ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేద్దామని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో వివిధ ప్రవేట్ పాఠశాలల విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో చేపట్టిన ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు జెండా ఊపి ప్రారంభించారు.విద్యార్థులు బిజెపి నేతలతో కలిసి ధర్మవరం తాడిపత్రి ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి హర్ ఘర్ తిరంగా ఉద్దేశం గురించి హరీష్ బాబు వివరించారు.79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 2 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందన్నారు.ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేసి భారతదేశ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపడానికి గుర్తుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం బిజెపి నేతలు అంబటి సతీష్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు,బిల్లే శ్రీనివాసులు గుండా పుల్లయ్య,బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి భాస్కర్, మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప,జనసేన బిజెపి మండల కన్వీనర్ పురంశెట్టి రవి, వడ్డే పల్లపు తిరుపతయ్య,బొంతల ఉజ్జనప్ప, వరిమడుగు సంజీవరెడ్డి, ముసుగు రామచంద్ర, వెంకటస్వామి,బోయ సాంబ, దాడితోట మధు,ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్ళు ధ్వంసం



మద్యం బాటిల్లను ధ్వంసం చేస్తున్న పోలీసులు, ఎక్సైజ్, రెవిన్యూ సిబ్బంది

బత్తలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త

మద్యం కేసుల్లో పట్టుబడ్డ మద్యం బాటిల్లను ధ్వంసం చేసినట్లు సోమశేఖర్ తెలిపారు. సోమవారం ఎస్సై సోమశేఖర్ మాట్లాడుతూ బత్తలపల్లి పోలీస్ స్టేషన్ లోని 18 మద్యం కేసులలో పట్టుబడ్డ 163 ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన మద్యం సీసాలను, 63 కర్ణాటక మద్యం బాటిల్లను శ్రీ సత్యసాయి జిల్లా పోహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి గోవింద్ నాయక్, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్, బత్తలపల్లి వీఆర్వోలు ప్రతాప్, చెన్నకేశవ ప్రసాద్ ల ఆధ్వర్యంలో ధ్వంసం చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన 163 బాటిల్ల లోని 27, 900 మిల్లి లీటర్ల మద్యం ను, కర్ణాటక కు సంబంధించిన 8, 100 మిల్లి లీటర్ల మద్యం ను బత్తలపల్లి గ్రామం లో చెరువు వద్ద ధ్వంసం చేశామన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ విజయ్ కుమార్, హెడ్ కాన్స్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్ జనార్దన్ రెవిన్యూ సిబ్బంది వీఆర్ఏ రాజా, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా నివారణే లక్ష్యంగా..3 గ్రామాల్లో 450 ఇళ్లలో పిచికారి

గోరంట్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త



దోమల నివారణకు స్ప్రే చేయిస్తున్న వైద్య బృందం


సత్యసాయి జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు దోమల నివారణకు ఫోకల్ స్ప్రేలో భాగంగా మాలథియోన్ 25 శాతం పౌడర్ పిచికారీ చేయడం జరిగింది. పాలసముద్రం, బత్తలపల్లి, బిఎన్ తాండగ్రామాల్లో దాదాపు 450 ఇళ్లలో సోమవారం పిచికారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం సబ్‌యూనిట్ అధికారి శివన్న, సూపర్‌వైజర్ గంగాధర్, ఆరోగ్య కార్యకర్తలు రంగనాథ్,శ్రీకాంత్, చెన్నారెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఏఎన్ఎంలు నేత్రావతి, లక్ష్మీదేవి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉరవకొండ ప్రాంతంలో దంచి కొడుతున్న వర్షాలు..!

**-లోతట్టు ప్రాంతాలు, కాలనీల్లో నీరు నిలబడి ఇబ్బందులు**

**-గడిచిన వారం రోజులుగా కమ్ముకున్న ముసురు, పెరిగిన చలి**

**-జాతీయ రహదారి పక్కన దుర్గంధం వెదజల్లుతున్న నీటి మడుగు**



ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో వర్షాలు దంచి కొడుతున్నాయి. వారం రోజులుగా పగలు, రాత్రి అన్న తేడా లేకుండా వర్షాలు కురుస్తుండటంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లోతట్టు కాలనీలు, ప్రాంతాల్లో నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చెరువు, కుంటల్లో నీరు చేరి మరువ పారుతున్నాయి. వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు అంతరాయం ఏర్పడుతోంది. మట్టి రోడ్లు కోతకు గురికాగా బీటీ రోడ్లకు



అక్కడక్కడ గుంతలు ఏర్పడుతున్నాయి. అప్పుడప్పుడు ఎండ పడినా ముసురు కమ్ముకొని ఉండటంతో రాత్రిళ్లు చలి తీవ్రత పెరుగుతోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ పంట కాలంలో సాగైన పంటలకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయని రైతులు చెబుతుండగా ఇలాగే మరో వారం రోజులు వర్షాలు కురిస్తే ఇబ్బందులు కూడా పడాల్సి వస్తుందని అంటున్నారు. భారీ వర్షాల కారణంగా పట్టణ బైపాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పక్కన కెకె ఫిల్లింగ్ స్టేషన్‌వద్ద నీటి మడుగు ఏర్పడి దుర్గంధాన్ని వెదజల్లడమే కాకుండా ఆ ప్రాంతం దోమలకు నిలయంగా మరుతోంది. జాతీయ రహదారి నుండి పట్టణంలోకి వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి బెంగళూరు బేకరి వద్ద ఛిద్రమైపోయి అడుగులోతు గుంతలు ఏర్పడటంతో వర్షపునీరు నిలబడి వాహనదారులు ఇబ్బందులు పడటమే కాకుండా ప్రమాదాలకు గురవుతున్నారు. ఇక క్లాక్‌టవర్ కూడళిలోని లోతట్టు ప్రాంతం ఎప్పుడు వర్షంవచ్చినా కుంటను తలిపిస్తోంది.

## ఉరవకొండలో పిచ్చికుక్క స్వైర విహారం

**-దాడిలో ఐదుగురు ఆసుపత్రిపాలు**







పిచ్చి కుక్క దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి దృశ్యాలు

ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో సోమవారం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి ఎదురు పడిన వారిపై దాడి చేసి కరవడంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానిక బీబీ జైనబీ ు దర్గావద్ద తొలుత చిన్నహోతూరు గ్రామానికి చెందిన రామాంజినేయులపైన ఆపై రాజప్ప అంగడివద్ద పొట్టిపాడుకు చెందిన రాముపై దాడి చేసి కరిచిన పిచ్చికుక్క కవితా హోటల్ కూడళిలో చిన్నముష్టూరు గ్రామానికి చెందిన అన్నదమ్ములు ఓబులేసు, నారాయణలు ద్విచక్రవాహనంలో వెళుతుండగా దాడిచేసి గాయపర్చింది. అక్కడి నుంచి పాత ఎస్‌బీఐ వద్దకు వచ్చి అంబేద్కర్‌నగర్‌కు చెందిన రామును కరిచింది. పిచ్చికుక్క దాడిలో గాయపడిన వారందరూ స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పిచ్చికుక్క మరికొందరిపై దాడి చేయడానికి ముందే మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు దాన్ని బంధించడానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రధాన గేటు తెరిచి ఉంచండి

**-అధికారులకు విన్నవించిన ఏబీవీపీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు**



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న ఏబీవీపీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాల ఉన్న సముదాయం గేటును తెరిచి ఉంచాలని ఏబీవీపీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కోరారు. సోమవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాతోపాటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఈమేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కళాశాలలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రహరిగోడకు సంబంధించిన ప్రధానగేటుగుండా రాకపోకలు సాగించేవారికి అయితే గడిచిన కొన్ని రోజులుగా గేటును మూసివేయడంవల్ల 10వ వార్డు, అంబేద్కర్ నగర్, ఇంద్రానగర్, చౌడేశ్వరి కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు క్లాక్ టవర్ కూడళి నుండి వచ్చి వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బి.రాజశేఖర్, ప్యారం భరత్, ఏబీవీపీ నాయకులు ఎ.నిఖిల్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి ఎస్ఐ-2గా నాగప్ప

గుత్తి, ఆగస్టు 11 ప్రభాతవార్త



అర్బన్ సిఐ వెంకటేశ్వర్లుకు రిపోర్ట్ చేసుకుంటున్న ఎస్ఐ నాగప్ప

గుత్తి అర్బన్ పోలీస్ సర్కిల్ ఎస్ఐ-2గా నాగప్ప సోమవారం తన పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేస్తున్న ఎస్ఐ ఆశాబేగం బదిలీ కావడంతో ఆమె స్థానంలో ఈయనను రైల్వే జిఆర్‌పి నుండి సివిల్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన అర్బన్ సిఐ వెంకటేశ్వర్లుకు రిపోర్ట్ చేసుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో మధ్యారాధన పూజా కార్యక్రమాలు

**-కొనసాగుతున్న రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన మహోత్సవం**



మధ్యారాధన సందర్భంగా ప్రత్యేక అలంకరణలో రాఘవేంద్రస్వామి బృందావనం

ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని రామ్‌నగర్‌లోగల మంత్రాలయ రాఘవేంద్రస్వామి శాఖా మఠంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ విదియ సోమవారం మధ్యారాధన పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగాయి. ఈనెల 10వ తేదీ నుండి ప్రారంభమైన రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా రాఘవేంద్రస్వామి మఠం ప్రస్తుత పీఠాధిపతులైన 1008 సుబుధేంద్ర తీర్థ శ్రీపాదుల వారి ఆజ్ఞానుసారం ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా 2వ రోజు మధ్యారాధన పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఉదయం నిర్మల్య విసర్జనము, వేదపారాయణం, అష్టోత్తర పారాయణ సహిత క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పాదపూజ, కనకాభిషేం నిర్వహించారు. మధ్యాన్నం అలంకారము, తులసి అర్చన, హస్తోదకం మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం రజత రథోత్సవం భజన కార్యక్రమాలు, స్వస్తివాచనం, దాసవాణి మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆరాధనోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా వారికి తీర్థ ప్రసాదాలు అందించారు.

## రెండేళ్లుగా పోరాడుతున్నాం...ఇంటి స్థల హక్కులు ఇంకెప్పుడు ఇస్తారు

**-విఆర్ఒపై చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయాలి -ఇళ్ల స్థలాల పోరాట కమిటీ డిమాండ్...తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

గోరంట్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త





తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమంలో ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత అధ్యక్షతన సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పేదలు ఇళ్ల స్థలాల హక్కుల కోసం రెండు సంవత్సరాల నుండి పోరాడుతున్నా, హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అధికారులు కనీస చర్యలు తీసుకోకపోగా పేదల నివాస గృహాల తాత్కాలిక నిర్మాణాల మీద స్థానిక విఆర్ఓ రమేష్ నిర్మాణాలను పడగొట్టి, దురుసుగా ప్రవర్తించడం, దౌర్జన్యంగా మాట్లాడడం పేదలను భయభ్రాంతులకు గురి చేయడం నిస్సిగ్గుగా వుందని పేదలు వ్యక్తిగత దరఖాస్తులు ఇచ్చిన వాటి మీద కనీస చర్యలు తీసుకోకపోగా పేదల మీద దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిఒ నెంబర్ 30, 28లను అమలు చేసి పేదలకు న్యాయం చేయడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారని తహశీల్దార్‌ను ప్రశ్నించారు. పేదల ఫిర్యాదు మేరకు విఆర్ఒపై చర్యలు తీసుకొని చట్టబద్ధంగా పేదలకు న్యాయం చేయాలని కోరుతూ రాతపూర్వకంగా వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందచేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ పేదలు, సంఘం నాయకుల ఫిర్యాదు మేరకు పరిశీలిస్తామని, ఇళ్ల స్థలాల కోసం ఇచ్చిన దరఖాస్తులను రెండు, మూడు రోజుల తరువాత విచారణ చేసి అర్హులైన పేదలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు న్యాయం చేస్తామని తహశీల్దార్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు అంజనాదేవి, మీసాల ఆంజనేయులు, భాస్కర్, అచ్చమ్మ, లక్ష్మీదేవి, పాల్గొన్నారు.

## కూటమి నేతలచే...నేడు గోరంట్లలో తిరంగా ర్యాలీ

**-వాసవి మహల్ నుండి బస్టాండ్ వరకు జరిగే ర్యాలీలో పాల్గొందాం -విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ**

గోరంట్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త



బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ (ఫైల్ ఫోటో)

మనకు స్వాతంత్ర్యం సిద్ధించి దేశం ఆజాది కా అమృత్ మహోత్సవం జరుపుకుంటున్న తరుణంలో యావత్ దేశ వ్యాప్తంగా మన జాతీయ పతాకం త్రివర్ణ ధ్వజాన్ని చేత బట్టి "హర్ ఘర్ తిరంగా ర్యాలీ" చేస్తున్న వేళ గోరంట్ల పట్టణంలో కూడా జాతీయవాదులు అందరూ కలిసి మంగళవారం ఉదయం 9 గంటలకు గోరంట్లలోని కన్యకాపరమేశ్వరి దేవాలయం వద్ద నుండి బస్టాండ్ కూడలి వరకు జాతీయ జెండాలు చేత బట్టి రాజకీయాలకు అతీతంగా, కుల, మతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు, కార్మికులు పాల్గొని మన దేశభక్తిని చాటాలని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ బోయ లక్ష్మినారాయణ, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, జనసేన పార్టీ మండల కన్వీనర్ సంతోష్‌లు కోరారు.

## నారాయణసేవలో సత్యసాయి సేవాదళ్ సేవలు

**-సత్యసాయి సేవాదళ్ జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి, శివారెడ్డి ఆధ్వర్యంలో నిరంతర కార్యక్రమాలు**

గోరంట్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త

ప్రతి నెలా ప్రభుత్వాసుపత్రిలో చికిత్సల నిమిత్తం వచ్చే గర్భవతులకు నారాయణ సేవ పేరుతో సత్యసాయిబాబా భక్తులు జిల్లా సేవాదళ్ కన్వీనర్ విజయలక్ష్మి, శివారెడ్డిల ఆధ్వర్యంలో పౌష్టికాహార భోజన పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ఆఫ్రాద్, డాక్టర్ తేజస్విని, డాక్టర్ వినోద్ చేతుల మీదుగా భోజనం పంపిణీ నిర్వాహకులు వెంకటశివారెడ్డి నేతృతంలో ఆసుపత్రి ఆవరణలో సత్యసాయిబాబా చిత్రపటానికి ప్రత్యేక పూజల అనంతరం భోజనం పంపిణీ ఈ కార్యక్రమాలు ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతినెలా పౌష్టికాహార భోజనాల కార్యక్రమం నిర్వహణలో భాగంగా సోమవారం ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ మాజీ ఉపసర్పంచు సుబ్బరాయుడు, వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ల చేతుల మీదుగా భోజన పంపిణీ నిర్వహిస్తున్న దృశ్యం

